# అన్ని మంత్రములు ఇందే ఆవహించెను

**రచన:** శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య
**తాళం:** ఆది తాళం

**రాగం:** మధ్యమావతి
**క్రియలు:** 8

**<u>పల్లవి:</u>**
అన్ని మంత్రములు ఇందే ఆవహించెను.......
అన్ని మంత్రములు ఇందే ఆవహించెను|
వెన్నతో నాకు గలిగె వేంకటేశు మంత్రము||
||అన్ని మంత్రములు||

**<u>చరణం 1:</u>**
నారదుడు జపియించె నారాయణ మంత్రము|
చేరె ప్రహ్లాదుడు నారసింహ మంత్రము||
కోరి విభీషణుడు చేకొనె రామ మంత్రము|
వేరె నాకు గలిగె వేంకటేశు మంత్రము||
||అన్ని మంత్రములు||

**<u>చరణం 2:</u>**
రంగగు వాసుదేవ మంత్రము ధృవుడు జపియించె|
అంగవించె కృష్ణ మంత్రము అర్జునుడు||
ముంగిట విష్ణు మంత్రము మొగి శుకుడు పఠించె|
వింగడమై నాకు నబ్బె వేంకటేశు మంత్రము||
||అన్ని మంత్రములు||

**<u>చరణం 3:</u>**
ఇన్ని మంత్రముల కెల్ల ఇందిరనాథుడె గుఱి|
పన్నిన దిదియే పరబ్రహ్మ మంత్రము||
నన్ను గావగలిగెబో నాకు గురుడియ్యగాను|
వెన్నెల వంటిది శ్రీ వేంకటేశు మంత్రము||
||అన్ని మంత్రములు||